క్లుప్తంగా

23న ఉచిత వైద్యశిబిరం

టేకుమట్ల: మండల కేంద్రంలో ఈ నెల 23న ఉచిత వైద్యశిబిరం న్విహించనున్నట్లు జిల్లా జనసేన నాయకుడు ఆకుల శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

వాజేడు: స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పానుగంటి శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 2023–24 సంవత్సరానికి రెండో విడతలో భాగంగా కోపాలో 46 సీట్లు, ఫిట్టర్‌లో 16 సీట్లు, ఎలక్ట్రీషియన్‌లో 15 సీట్లు, ఎలక్ట్రానిక్ మెకానిల్‌లో 24 సీట్లు, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ట్రేడ్‌లో 24 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. రెండో విడతలో భాగంగా జూలై 31 వరకు వరకు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. విద్యార్థులు వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రేషన్ బియ్యం స్వాధీనం



శాయంపేట: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగట్టు సింగారం గ్రామ శివారులో ఉన్న పోలెపల్లి శ్రీనివాసరెడ్డి పౌల్ట్రీఫాం ప్రాంగణంలో రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో తనిఖీ చేశామన్నారు. 210 క్వింటాళ్ల బియ్యం స్వాధీన పరుచుకున్నట్లు వెల్లడించారు. బియ్యంతోపాటు చుంచు నాగరాజు, మాశెట్టి భాస్కర్, మీనా లాల్‌చంద్‌లను ఆధీనంలోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు సీఐ పేర్కొన్నారు.

'కాంగ్రెస్, బీజేపీలది మోసపూరిత చరిత్ర'



ఆత్మకూరు: కాంగ్రెస్, బీజేపీ లది మోసపూరిత చరిత్ర అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసగృహంలో ఆదివారం పరకాల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, రైతుబంధుసమితి కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలకు మూడు గంటల కరెంట్ చాలు, ఉచిత కరెంట్ వద్దన్న కాంగ్రెస్‌ను రైతులను అన్యాయం చేస్తున్న బీజేపీని తరిమి కొట్టాలన్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం నేటి(సోమవారం) నుంచి క్లస్టర్ల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పదిరోజులపాటు ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. సమావేశంలో ఎంపీపీలు మార్క సుమలత, కాగితాల శంకర్, జెడ్పీటీసీలు కక్కెర్ల రాధిక, గరిగె కల్పన, రైతుబంధు కోఆర్డినేటర్లు ఎన్కతాల్ల రవీందర్, బిల్లా రమణారెడ్డి, నాయకులు రజనీకర్, రాజు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ఆత్మకూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీఓ చేతన్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని అక్కంపేటలో ఫర్ ది పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చేతన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్కతాల్ల విజయహంశాల్, సంస్థ అధ్యక్షుడు వినయ్‌కుమార్, సృష్టిలాల్, రమేష్, వినయ్, అనూష, రాజేందర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడి చెత్త అక్కడే

- సమ్మెలో జీపీ సిబ్బంది
- కంపుకొడుతున్న గ్రామాలు





జూకల్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం, (ఇన్‌సెట్‌లో) ఒడితలలో రోడ్డు వెంట వృథాగా పోతున్న నీరు

చిట్యాల: మండలంలోని పలు గ్రామాలు చెత్తాచేదారంతో పాటు మురుగు ఎక్కడపడితే అక్కడే రోడ్డు వెంట పోతున్నా పట్టించుకునే వారు లేక పోవడంతో కంపుకొడుతున్నాయి. ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. పదకొండు రోజులుగా జీపీ సిబ్బంది సమ్మె చేస్తుండటంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి. వర్షాకాలం కావున వ్యాధుల వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. అలాగే మిషన్ భగీరథ, నల్లా నీరు రోడ్డు వెంట వృథాగా పోతున్నాయి. ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉడుములకు భలే గిరాకీ!



మహాముత్తారం: ఉడుము కూర నడుము నొప్పి, కీళ్ల నొప్పుల లాంటి వ్యాధులకు బాగా పని చేస్తుందని ప్రజల నమ్మకం. దీంతో వాటికి గిరాకీ బాగా పెరిగింది. మండలంలోని అటవీ గ్రామాలైన కనుకునూర్, రెడ్డిపల్లి, సింగంపల్లి, రేగులగూడెం, సింగారం, బోర్లగూడెం తదితర గ్రామాల్లోని గిరిజనులు ఉడుములు పట్టి విక్రయిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు కొంత మంది కేజీకి రూ.1000నుంచి 12వందలకు కొనుగోలు చేస్తున్నట్లు ఉడుములు సేకరించే గిరిజనులు చెబుతున్నారు. గతంలో కేజీని రూ.600 ఉన్నప్పటికి ఇప్పుడు పెరిగినట్లు తెలిపారు. అయినప్పటికీ ఉడుముల కొనుగోలు తగ్గడంలేదు. ఉడుములకోసం పట్టణ ప్రాంతాలైన మంథని, పెద్దపల్లి, భూపాలపల్లి ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. మొదటి రోజు ఉడుములు దొరక్కపోతే గిరిజనులకు కొంత మంది ముందుగానే డబ్బులు చెల్లించి మరుసటి రోజు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నట్లు వారు తెలిపారు. ఉడుముల శికారుకు వెళ్లి కొంత మంది గిరిజనులు ప్రమాదం బారిన పడ్డ సంఘటన కూడా ఉన్నాయి. అయినప్పటికీ కొంత మంది గిరిజనులు మాత్రం నెలరోజుల వ్యాపారంగా ప్రతీ సంవత్సరం ఉడుములను సేకరించి పట్టణ ప్రాంతాలకు తరలించి అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. ఈ విషయమై పెగడపల్లి రెంజ్ ఆఫీసర్‌ను వివరణ కోరగా అటవీ జంతువులతో పాటు ఎవరైన ఉడుముల శికారు చేసినట్లయితే వారిపై అటవీహక్కుల చట్టం కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు.

పోచమ్మ తల్లికి భక్తుల మొక్కులు



మొక్కులు సమర్పిస్తున్న భక్తులు

కాటారం: మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఉట్లపల్లి వద్ద ఆదివారం భక్తుల సందడి నెలకొంది. శ్రావణమాసం, పంట సాగుకు ముందు పోచమ్మ తల్లికి భక్తులు మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. మండలంతో పాటు ఇతర మండలాలకు చెందిన భక్తులు కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చి మొక్కులు చెల్లించారు. కోడి, మేకలను బలి ఇచ్చి ఇంటిల్లిపాదిని సల్లగా చూడాలని, పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయానికి సమీపంలోని గుండంలో నీళ్ల తీసుకొని వెళ్లి వంటలకు చీడపీడలు సోకకుండా భూమిలో చల్లారు. అటవీ ప్రాంతం కావడంతో పలువురు అక్కడే వంటలు చేసుకొని తిని ఆహ్లాదంగా గడిపారు.

మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఆదివారం పెరిక కుల సంఘం మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీరాం గణపతి, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాం సతీష్, కోశాధికారిగా అచ్చ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మూత చంద్రమౌళి, కార్యనిర్వాహక కార్యదర్శిగా మూత రాజేందర్‌ను ఎన్నుకున్నారు. జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి నారాయణ కార్యనిర్వాహక కార్యదర్శి కుమారస్వామి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

'డబుల్ ఇళ్లు' మంజూరు చేయాలి



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: గోదావరి వరద ముంపు బాధితులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. ఆదివారం మండలంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది గోదావరి వరద ముంపునకు గురైన 45 కుటుంబాలకు నేటి వరకు ఆర్థికసాయం తెలంగాణ ప్రభుత్వం అందించలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి బాధిత కుటంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అయూబ్ ఖాన్, వావిలాల చిన్న ఎల్లయ్య, సులేమాన్, శ్రీనివాస్, తదితరులు పాన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



రేగొండలో పరామర్శిస్తున్న నాయకులు



టేకుమట్ల: పరామర్శిస్తున్న ఎంపీటీసీ సంగి రవి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రానికి చెందిన రొంటాల రంజిత్ కుమార్ అకస్మికంగా ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోడెం ఉమేష్ గౌడ్ ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యులు మైస సుమలత భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి గోగుల అశోక్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు ఏనుగు లింగారెడ్డి, నాయకులు ఎండీ అక్బర్ పాషా, చంద్రాకర్‌రెడ్డి, కిషన్, గౌస్‌పాషా, చిరంజీవి తదితరులు ఉన్నారు.

టేకుమట్ల: మండలంలోని రాఘవారెడ్డి పేట గ్రామానికి చెందిన మహేందర్, కొలుగూరి రవి పలు కారణాలతో సికింద్రాబాద్‌లోని గాంధీ అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ఆదివారం వారిని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి పరార్శించి ఇరువురికి రెండు వేల రూపాయాల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బొజ్జపెల్లి శంకర్, మిట్టపల్లి బాలు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

మహాముత్తారం: తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు భిక్షటన చేస్తూ నిరసన తెలిపారు.

కాటారం: మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం వద్ద పంచాయతీ కార్మికులు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పదకొండులో రోజులో భాగంగా ఆదివారం వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. వ్యాపారవేత్త బచ్చు అశోక్‌గుప్త బియ్యం, కిరాణాసామగ్రి, కూరగాయాల వ్యాపారులు కూరగాయాలు సమకూర్చడంతో వంటావార్పు కార్యక్రమం నిర్వహించినట్లు కార్మికుల సంఘం నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేశ్ తెలిపారు. జేఏసీ జిల్లా కార్యదర్శి చిట్యాల శశికుమార్, ఇనుగాల కొండయ్య, పప్పుల లక్ష్మీనారాయణ, బొర్లకుంట రవి, రాజయ్య, రవి, షాబీర్, మల్లేశ్, రాజయ్య, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

చిట్యాల: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని ఏంపీడీఓ కార్యాలయం వద్ద కార్మికుల మండల అధ్యక్ష, కార్యదర్శులు మ్యాదరి రాజేందర్, జిల్లెల కుమార్ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది సదానందం, సతీష్, మొగిలి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ సిబ్బంది మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో ఆదివారం భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వివిధ షాపులు, ఇంటి వద్దకు ర్యాలీగా వెళ్లి భిక్షాటన చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, 8గంటల పనిదినాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె ఆదివారం11వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు క్యాతరాజు రాజయ్య, అబ్బు, మ్యాదరి రమేష్, జగన్నాథం, శ్రీరాం కృష్ణయ్య, చేలిక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: పదకొండు రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా జాక్ అధ్యక్షుడు మార్క శరత్‌బాబు అన్నారు. ఆదివారం వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట సాగర్, బిక్కినేని సంపత్‌రావు, సదయ్య, రాజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా ఆదివారం 11వ రోజు భిక్షటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీధర్ గౌడ్, జాక్ నాయకులు కుడుదుల వెంకటేష్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు నరేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: భిక్షాటన చేస్తున్న కార్మికులు



కాటారం: దీక్షలో కూర్చున్న కార్మికులు



మహాముత్తారంలో..



చిట్యాలలో..



మొగుళ్లపల్లిలో..



టేకుమట్లలో..



మల్హర్: నాచారం గ్రామంలో..

ఉద్యమకారులకు అండగా ఉంటా..



ఆత్మకూరు: మాట్లాడుతున్న మధుసూదనాచారి

ఆత్మకూరు: తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటానని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. మండలంలోని గుడెప్పాడ్‌లో ఉద్యమకారుడు బాబుమియాపై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడిచేశారని తెలుసుకొని ఆయనను పరామర్శించారు. బాబుమియాతో మాట్లాడి దాడి వివరాలు తెలుసుకున్నారు. కాగా ఉద్యమకారులకు తగిన న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు అంకతి రవి, సాంబరెడ్డి, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు గుర్తింపు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడెప్పాడ్‌లో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు బాబుమియాను ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను బీఆర్ఎస్ నాయకులు బెదిరించడం, దాడికి పాల్పడడం సరికాదన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రజనీకర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కోడెపాక కుమారస్వామి, మండలయూత్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంతలు



రహదారిపై ఏర్పడిన గుంత

వాజేడు : మండలంలో అడపా దడపా పడుతున్న వర్షాలకు రహదారులు ఎక్కడికక్కడ గుంతలు పడి ప్రమాదకరంగా మారుతున్నాయి. మండల పరిధిలోని కృష్ణాపురం సమీపంలో మోడి కుంట వాగు బ్రిడ్జి వద్ద 163 నంబరు జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది. బ్రిడ్జి, రహదారి కలిసేచోట గుంతపడింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వాహనాలే కాక తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లే ప్రతీ వాహనం ఇక్కడి నుంచే వెళ్లాల్సిందే. రహదారి గుంత పడటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం జరుగకముందే ఈ గుంతను పూడ్చాలని వాహనచోదకులు కోరుతున్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై నరేష్

మల్హర్: మండలంలోని కొయ్యూరు స్టేషన్ పరిధిలో ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. మంథని–కాటారం వైపు వెళ్తున్న వాహనాలు ఆపి ధృవీకరణ ప్రతాలను పరిశీలించి, అనుమానితులను విచారించి వదిలేశారు. నింబంధనలు ఉల్లంఘించిన వాహనాదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపైనే మురుగు నీరు

- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



రోడ్డు పక్కన పారుతున్న మురుగు నీరు

మొగుళ్లపల్లి: డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో రోడ్డుపైనే మురుగు నీరు పారుతోంది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపైనే మురుగు పారుతుందంటే గ్రామాల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవొచ్చు. అలాగే గ్రామాల్లో అంతర్గత రహదారులు అపరిశుభ్రంగా ఉండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మండలం కేంద్రంలో డ్రెయినేజీ వ్యవస్థ కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా అనువైన చోట నిర్మించడం లేదనే ఆరోపణలున్నాయి. మండల కేంద్రంలోని రాల చెట్టు, చెరువుకట్ట, రక్తాని వాడ, ఎస్సీ కాలనీ తదితర కాలనీల్లో వర్షాకాలం వస్తే చాలు నీరంతా రోడ్డుపైనే నిలిచి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. మురుగు నీరు వీధుల్లో ప్రవహించడంతో దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలి కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



మండల కేంద్రంలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామాల్లో ప్రతీ వీధికి డ్రెయినేజీలు నిర్మించాలి. పాలకుల నిర్లక్ష్యంతో రోడ్లపైనే మురుగు నీరు చేరుతుంది. అభివృద్ధి పేరిట లక్షలాది రూపాయలు కాజేస్తున్నారు.

– సురేందర్, మొగుళ్లపల్లి

సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కన్నెపల్లికి చెందిన పిట్టల శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు ఆదివారం పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. మంథని బీజేపీ ఇన్‌చార్జ్ చందుపట్ల సునీల్‌రెడ్డి ఆదేశాలతో 25కిలోల బియ్యం బస్తా, నూనె క్యాను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రావణ్‌రెడ్డి, శేఖర్, రేవెల్లి రాకేష్, శ్రీకాంత్, మహేష్, తదితరులు అందజేశారు.